- లోక్‌సభ బరిలో పిన్న వయస్కురాలు శాంభవి
- ఇకపై ఎన్నికల్లో పోటీ చేయను: సిద్ధరామయ్య
- చంద్రుడిపై మొక్కలు పెంచనున్న నాసా
- బాండ్ల ఎన్‌వోపీ వివరాలు వెల్లడించలేం: ఎస్బీఐ
- వందరోజుల్లో 50 వేల మంది టెకీల తొలగింపు

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




**మధ్యాహ్నం బయటికి రావొద్దు**

12-4 గంటల మధ్య వంటగదికీ దూరంగా ఉండండి

పార్క్ చేసిన వాహనాల్లోకి పిల్లలు వెళ్లకుండా చూడాలి

వైద్యారోగ్య శాఖ సూచనలు › 2


బుధవారం WEDNESDAY 3.4.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 12+4+ 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 299 ‖ వెల (Price) రూ.6.50

నవమి

బుధవారం, సూర్యోదయం: 6-09, సూర్యాస్తమయం: 6-30. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం కృష్ణ పక్షం తిథి: నవమి సాయంత్రం 6-30 వరకు. నక్షత్రం: ఉత్తరాషాఢ రాత్రి 9-47 వరకు. వర్జ్యం: ఉదయం 6-29 నుంచి ఉదయం 8-01 వరకు, పునర్ వర్జ్యం: రాత్రి 1-32 నుంచి రాత్రి 3-02 వరకు. రాహుకాలం: పగలు 12-19 నుంచి పగలు 1-51 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-54 నుంచి పగలు 12-43 వరకు. అమృతకాలం: పగలు 3-39 నుంచి సాయంత్రం 5-11 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




• నిరుడు నిండు కాలువై



• నేడు గుండె చెరువై..

ఇది ఎస్సారెస్పీ దిగువ ఆయకట్టుకు నీరందించే కాకతీయ కాలువ. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఇటు ఎస్సారెస్పీ, అటు కాళేశ్వరం నీళ్లతో నిత్యం కళకళలాడినయ్. కాలంతో సంబంధం లేకుండా మండుటెండల్లోనూ కాలువలు నీళ్లతో నిండుగా ప్రవహించాయి. నిరుడు ఏప్రిల్ నెలలో లోయర్ మానేరు డ్యామ్ నుంచి విడుదలైన నీటితో కాకతీయ కాలువ ఇలా కళకళలాడుతూ చివరి ఆయకట్టు వరకు నీరందించింది. ప్రస్తుతం కాకతీయ కాలువ కళ తప్పింది. కాంగ్రెస్ సర్కార్ నిన్నటిదాకా నీళ్లు వదలకపోవడంతో కాలువలో నీటి జాడ కరువైంది. నీళ్లు లేని కాకతీయ కాలువను చూసి రైతు గుండె చెరువైంది. -స్టాఫ్ ఫొటోగ్రాఫర్, కరీంనగర్

## పంటలు ఎండిపోతయని ముందే కేసీఆర్ ఎందుకు చెప్పలె?

**చనిపోయిన 200మంది రైతుల వివరాలిస్తే పరిహారమిస్తం**

**48గంటల్లోనే వివరాలివ్వండి.. కోడ్ ముగిశాక ఆర్థికసాయం**

**ఎన్నికల కోడ్‌తో కొన్ని గ్యారెంటీలు ఇవ్వలేకపోయాం: రేవంత్**



కాంగ్రెస్ వచ్చాక కరువు వచ్చిందన్నది అబద్ధం

మా ప్రభుత్వం రాకముందే వర్షాలు కురవలేదు

నష్టపోయిన రైతులకు బీఆర్ఎస్ పార్టీ ఫండ్ నుంచి 100 కోట్ల పరిహారమివ్వాలి: రేవంత్

జూన్ 9న ఇండియా కూటమి ప్రమాణమని ధీమా

హైదరాబాద్, ఏప్రిల్ 2 (నమస్తే తెలంగాణ): 'పంటలు ఎండిపోక ముందే కేసీఆర్ మాకు చెప్పవచ్చు కదా' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. పంటలు ఎండిపోయిన తర్వాత ఆ మంటల వద్ద కేసీఆర్ చలికాచుకోవాలని అనుకున్నారని ఆరోపించారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ వద్ద 6న కాంగ్రెస్ పార్టీ నిర్వహించబోయే బహిరంగసభ ఏర్పాట్లను రేవంత్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని, ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు అంటూ కేసీఆర్ చేసిన విమర్శలను ప్రస్తావించారు. పంటలు ఎండిపోక ముందే కేసీఆర్ తమకు ఈ విషయం చెప్పి ఉండాల్సిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రెండు వందల మంది రైతులు చనిపోయారని అంటున్నారని, ఆ వివరాలను తమకు అందిస్తే బాధిత రైతు కుటుంబాలకు ఆర్థికసాయం అందిస్తామని వివరించారు. అయితే, అందుకు 48 గంటలు మాత్రమే సమయం ఇస్తున్నామని చెప్పడం గమనార్హం. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఆర్థికసాయం అందజేస్తామని తెలిపారు. కోడ్ అమల్లోకి వచ్చాక పాలన ఎన్నికల సంఘం చేతుల్లోకి వెళ్లడంతో కొన్ని హామీలు నెరవేర్చలేకపోయినట్టు చెప్పారు. రైతులకు సాయం చేసేందుకు › 3వ పేజీలో



## ఎకరానికి 25 వేలు ఇవ్వండి

**పంటలు ఎండి నష్టపోయిన రైతును ఆదుకోవాలి.. ఈసీ అనుమతితో రుణమాఫీ చేయాలి**


**యాసంగి వడ్లకు రూ.500 బోనస్ చెల్లించాలి.. రైతు సమస్యలపై సీఎస్‌కు బీఆర్ఎస్ వినతి**

**కక్ష సాధింపు ధోరణిలో ప్రభుత్వం.. కేసీఆర్ సీఎంగా ఉంటే ఎకరమూ ఎండేది కాదు: జగదీశ్‌రెడ్డి** › 2

రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ.. సీఎస్ శాంతికుమారికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నేతలు జగదీశ్‌రెడ్డి, మధుసూదనాచారి, గంగుల కమలాకర్, సత్యవతిరాథోడ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, కేపీ వివేకానంద్, బాల్క సుమన్, పాడి కౌశిక్‌రెడ్డి, శేరి సుభాష్‌రెడ్డి, దండె విఠల్.

## ప్రజాహితమా.. ప్రచారమా?

కాళేశ్వరం పిల్స్‌పై హైకోర్టు ఆగ్రహం



**ఎన్నికల ప్రసంగానికి హైకోర్టు వేదిక కాబోదు**

**కోర్టులో రాజకీయ ప్రసంగాలు సహించం**

**'కాళేశ్వరం'లో అవినీతిపై ఆధారాలున్నాయా?**

**ప్రభుత్వ వైఖరి తెలియకుండా ఆదేశాలివ్వలేం**

**సీబీఐ దర్యాప్తుపై ప్రభుత్వ వైఖరి తెలియాలి**

**హైకోర్టు వ్యాఖ్యలు.. విచారణ 8కి వాయిదా**

హైదరాబాద్, ఏప్రిల్ 2 (నమస్తే తెలంగాణ): కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అక్రమాలు జరిగాయంటూ ఎన్నికల ప్రచారం కోసం హైకోర్టును వేదికగా చేసుకుని ప్రసంగాలు చేస్తే ఉపేక్షించబోమని ద్విసభ్య ధర్మాసనం హెచ్చరించింది. కాళేశ్వరంపై సీబీఐ దర్యాప్తును కోరుతూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాలపై విచారణలో ఎన్నికల ప్రసంగాలు చేయడానికి వీల్లేదని స్పష్టంచేసింది. రాజకీయాలు చేయడానికి కోర్టులు రాజకీయ వేదికలు కావని, కాబోవని తేల్చిచెప్పింది. రాజకీయ లబ్ధి పొందేందుకు › 3వ పేజీలో

## హరీశ్ హెచ్చరిక కాల్వలో కదలిక

**నీళ్లిడుస్తరా? గేట్లు ఎత్తుకోవాల్నా?**

**ప్రభుత్వానికి హరీశ్‌రావు హెచ్చరిక**

**2 గంటల్లోనే దిగివచ్చిన ప్రభుత్వం**

**మల్లన్నసాగర్ నుంచి కూడవెల్లికి 800 క్యూసెక్కుల నీరు విడుదల**



**ఉదయం 11.15 గంటలు**

కూడవెల్లిలోకి 24 గంటల్లో నీళ్లు వదలకపోతే మల్లన్న సాగర్ గేట్లు మేమే ఎత్తుతం.

-హరీశ్ హెచ్చరిక

**మధ్యాహ్నం1.10 గంటలు**

మల్లన్నసాగర్ నుంచి కూడవెల్లి వాగులోకి నీళ్లు విడుదల చేసిన ప్రభుత్వం

సిద్దిపేట, ఏప్రిల్ 2 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): '24 గంటల్లో కూడవెల్లి వాగులోకి నీటిని విడుదల చేయకపోతే.. పెద్దఎత్తున రైతులను తీసుకుని మల్లన్నసాగర్‌ను ముట్టడిస్తాం. అవసరమైతే మేమే గేట్లు ఎత్తి కూడవెల్లి వాగులోకి నీళ్లు విడుదల చేస్తాం. ఆ పరిస్థితి రాకముందే ప్రభుత్వం కండ్లు తెరువాలి. మొద్దునిద్ర నుంచి బయటకు వచ్చి తక్షణమే కూడవెల్లి వాగులోకి నీళ్లు విడుదల › 2వ పేజీలో



మల్లన్నసాగర్ నుంచి కూడవెల్లి వాగులోకి ప్రవేశిస్తున్న కాళేశ్వర జలాలు

## రేపటి నుంచి జేఈఈ పరీక్షలు

12 వరకు మెయిన్ -2 ఎగ్జామ్స్

రెండు గంటల ముందుగానే విద్యార్థులకు ప్రవేశ అనుమతి

పరీక్షాకేంద్రాల జాబితా నుంచి 5 పట్టణాల తొలగింపు

› 6

## 11 మంది నక్సల్స్ హతం

- ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్
- మధ్యప్రదేశ్‌లో మరో ఇద్దరు..
- ఈ ఏడాది బస్తర్ రీజియన్‌లో 43 మంది మావోయిస్టులు మృతి
- సరిహద్దు జిల్లాల్లో మరో ఆపరేషన్

కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 2: ఛత్తీస్‌గఢ్ అడవుల్లో మరోసారి తుపాకుల మోత మోగింది. బస్తర్ రీజియన్‌లోని బీజాపూర్ జిల్లాలో మంగళవారం భద్రతా బలగాల ఎన్‌కౌంటర్‌లో 11 మంది నక్సల్స్ మృతిచెందారు. వీరిలో ఒక మహిళ ఉన్నారు. పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. బీజాపూర్ జిల్లా అడవుల్లో మావోయిస్టులు ప్లీనరీ నిర్వహించనున్నట్టు సమాచారం అందింది. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా రిజర్వు గార్డ్స్(డీఆర్‌జీ), సీఆర్పీఎఫ్, కోబ్రా, బస్తర్ ఫైటర్స్, ఛత్తీస్‌గఢ్ ఆర్మ్‌డ్ ఫోర్స్(సీఏఎఫ్) భద్రతా బలగాలు గంగలూరు పోలీస్‌స్టేషన్ › 10వ పేజీలో



## ముడుపుల డబ్బులు ఏవి?



ఇంతవరకు ఏమీ పట్టుకోలేదు కదా?

కనీసం డబ్బు ఆనవాళ్లూ లభించలేదు

మద్యం పాలసీ కేసుపై సుప్రీంకోర్టు

ఇంకా కస్టడీ పొడిగించాలా అని ప్రశ్న

అవసరం లేదని కోర్టుకు తెలిపిన ఈడీ

ఆప్ నేత సంజయ్‌సింగ్‌కు బెయిల్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: మద్యం పాలసీ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలు చేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ)ని ఉద్దేశించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. రూ.2 కోట్ల ముడుపులు తీసుకున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ నేత, రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్‌పై అభియోగాలు మోపిన ఈడీ.. అతడి వద్ద డబ్బులేమీ స్వాధీనం చేసుకోలేదని, డబ్బుల జాడ లేదని కోర్టు పేర్కొన్నది. ఈ కేసులో అరెస్టయిన సంజయ్ సింగ్‌కు సుప్రీంకోర్టు మంగళవారం బెయిల్ మంజూరు చేసింది. సంజయ్‌సింగ్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను జస్టిస్‌లు సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తా, పీబీ వరాలేతో కూడిన ధర్మాసనం విచారించింది. ఆయనకు బెయిల్ మంజూరు చేసేందుకు ఏమైనా అభ్యంతరాలు ఉన్నాయా? ఆయన ఇంకా కస్టడీలో ఉండాలని ఈడీ కోరుతున్నదా? అని ఈడీ తరపున విచారణకు హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజును ధర్మాసనం ప్రశ్నించింది. సంజయ్ వద్ద నుంచి డబ్బును › 10వ పేజీలో


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 51 | 137 | 231 |
| | **Retail Live Bird kg** | **Skin Less kg** |
| | 159 | 262 |

Conditions Apply

Issued in the interest of consumers







## రాష్ట్రంలో బీ-ట్యాక్స్

### 8-9 శాతం ఇస్తేనే పెండింగ్ బిల్లులు క్లియర్



'ఆర్' ట్యాక్స్‌కు పోటీగా ఓ మంత్రి వసూలు

సీఎంకు ఎంత పట్టున్నదో తెలిసిపోతున్నది

బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి ఆరోపణలు

ట్యాక్స్ విషయం కాంట్రాక్టర్లే చెప్పినట్టు వెల్లడి

హైదరాబాద్, ఏప్రిల్ 2 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో పెండింగ్ బిల్లులు క్లియర్ చేయడానికి కొత్తగా 'బీ' ట్యాక్స్ వసూలు చేస్తున్నారని బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం ఆయన రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పటికే 'ఆర్' ట్యాక్స్ అమల్లో ఉన్నదని, తాను ఎందుకు సొంతంగా ట్యాక్స్ వసూలు చేయొద్దనే ఉద్దేశంతో ఓ మంత్రి 'బీ' ట్యాక్స్‌కు తెరలేపారన్నారు. కాంట్రాక్టర్ల నుంచి బిల్లులో 8-9 శాతం కమీషన్‌గా తీసుకుంటున్నారని చెప్పారు. ఈ విషయాన్ని కొందరు కాంట్రాక్టర్లు తమకు చెప్పారన్నారు. 'బీ ట్యాక్స్ అంటే భట్టి ట్యాక్స్ కాదు.. ఏం ట్యాక్సో నాకు తెలియదు. కొత్తగా వచ్చింది' అని › 6వ పేజీలో



## మాదిగల గొంతుకపై కాంగ్రెస్ వేటు

బక్క జడ్సన్ బహిష్కరణ

**ఆరేండ్లపాటు పార్టీ నుంచి సస్పెన్షన్**

**టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చర్యలు**

**కార్యకర్తలను భక్షిస్తున్న తోడేలుకు రాష్ట్రంలో పార్టీని అప్పజెప్పారు**

**కాంగ్రెస్ నుంచి బహిష్కరించడంపై సీనియర్ నేత జడ్సన్ స్పందన** › 5

## కాంగ్రెస్ నేతలకు లీగల్ నోటీసులు!

**బేషరతుగా క్షమాపణ చెప్పకపోతే న్యాయపరమైన చర్యలకు సిద్ధంగా ఉండండి**

**కేకే మహేందర్‌రెడ్డి, సురేఖకు కేటీఆర్ హెచ్చరిక**

హైదరాబాద్, ఏప్రిల్ 2 (నమస్తే తెలంగాణ): ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తనపై నిరాధార, సత్యదూరమైన ఆరోపణలు చేసిన కాంగ్రెస్ నాయకులు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేకుంటే న్యాయపరమైన చర్యలకు సిద్ధంగా ఉండాలని మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు హెచ్చరించారు. మంత్రి కొండా సురేఖ, కేకే మహేందర్‌రెడ్డిని ఉద్దేశిస్తూ కేటీఆర్ ఎక్స్ వేదికగా మంగళవారం ఈ హెచ్చరికలు చేశారు. తన ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా ప్రకటనలు చేసిన మంత్రి సహా ఇరువురు కాంగ్రెస్ నేతలపై పరువునష్టం దావా వేయనున్నట్టు హెచ్చరించారు. వాస్తవాలు తెలుసుకోకుండా నిరాధార వార్తను ప్రచురించిన వార్తా పత్రికపై కూడా పరువునష్టం దావా వేయనున్నట్టు ఆయన స్పష్టంచేశారు.

## మహువా మొయిత్రాపై ఈడీ కేసు

ఫెమా చట్టాన్ని ఉల్లంఘించారంటూ ఆరోపణలు › 10